


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి



బుధవారం 29 అక్టోబర్ 2025    6 పేజీలు


### భూభారతి పెండింగ్ దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన డిచ్పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష జరిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో (మిగతా 2లో)



### ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను

# పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రామారెడ్డి తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యూ సదస్సులలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే ఎన్నికల నిబంధనల మేరకు శనివారంలోగా సమయానికి పూర్తిచేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ అమలు కోసం చేపడుతున్న కసరత్తు గురించి మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2002 ఓటరు జాబితాలో 2025 ఓటరు జాబితాను జాగ్రత్తగా సరి చూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని, తప్పిదాలకు తావు లేకుండా మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. బీఎల్ఓ సూపర్వైజర్లు ఒక్కో పోలింగ్ స్టేషన్ వారీగా బీఎల్ ఓలతో స్వీయ పర్యవేక్షణలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా జరిపించాలని అన్నారు. ఇందులో డీఆర్వో మదన్ మోహన్, తహసిల్దార్ ఉమలత, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ఆలీబాబా నలుగురు దొంగలు. ..

## కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు,కవిత సంతోష్ రావులు...

**-పదేళ్ల ప్రభుత్వంలో పోడు భూములు గుర్తుకు రాలేవా...!**

**- 100 ఎలుకను పిల్లి తీర్థయాత్రకి వెళ్లినట్టుంది కవిత వ్యవహారం...**

**- బిజెపి వాళ్ళు త్వరలో దేశాన్ని అమ్మేస్తారు...**

**- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గత కెసిఆర్ ప్రభుత్వం పేదవాడికి ఏమి చేయకుండా ఆలీబాబా నలుగురు దొంగలు లెక్క కెసిఆర్ హరీష్ రావు కేటీఆర్ కవిత సంతోష్‌రావులు తెలంగాణ దోచుకున్నారని తీవ్రంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి విమర్శించారు. మంగళవారం జిల్లా వ్యవసాయ కమిటీ ఆధ్వర్యంలో మోపాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన తాటి పత్రిల పంపిణీ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కెసిఆర్, వారి కుటుంబ సభ్యులు తెలంగాణ పై పడి ప్రజల సొమ్మును దోచుకున్నారని విమర్శించారు. ముసలి కన్నీరు కారుస్తూ, మాజీ ఎంపీ కవిత మోపాల్ మండలంలో (మిగతా 2లో)






### కవిత - సీఎం రేవంత్ ప్రభుత్వం

# బిజినెస్ పార్ట్నర్లు

## - నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటే కల్వకుంట్ల కుటుంబం సహించదని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ నిలిపేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనూ బకాయిలు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కవిత రాజీనామా ఆమోదం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కవిత రేవంత్ బిజినెస్ పార్ట్నర్ కాబట్టే రాజీనామా ఆమోదం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి (మిగతా 2లో)

### అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన

# ఎమ్మెల్యే పోచారం

**సూర్య బీర్కూర్**

గత రెండు రోజులుగా కురుస్తున్నటువంటి అకాల వర్షానికి రోడ్డుపై ధారబోసినటువంటి ధాన్యాన్ని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. బీర్కూరు మండలంలోని కిష్టాపూర్, చించొల్లి గ్రామాల సొసైటీ పరిధిలోని వడ్లను పరిశీలించారు. రాబోవు రెండు రోజులు కూడా భారీ వర్షాలు ఉన్నందున ధాన్యాన్ని పట్టాలతో కప్పి ఉంచి కాపాడుకోవాలని రైతులకు తెలియజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ చిన్న రైతు కారుల వద్ద కాటాలు నిర్వహించడం లేదని, కాటలు నిర్వహించిన రైస్ మిల్ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలపడంతో స్పందించిన ఎమ్మెల్యే పై అధికారులతో ఫోన్లో మాట్లాడి రైతులు పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. ధాన్యం బస్తాలను లారీలోనే కాకుండా ఇతర వాహనాల ద్వారా తరలించి కాటాలు నిర్వహించి కొనుగోలు చేయాలని అధికారులకు తెలియజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు శ్రీనివాస్ జెట్టి, పుల్లేని పీరయ్య, సాయిలు రైతులు తదితరులు ఉన్నారు.



# ఆలీబాబా నలుగురు దొంగలు. ..

# కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు,కవిత సంతోష్ రావులు

(మొదటి పేజి తరువాయి)

తిరుగుతూ పోడు భూముల గురించి మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. పదేళ్లు వారి ప్రభుత్వం ఉన్నప్పుడు పోడు భూముల గురించి ఊసే లేదని, దళితులకు మూడెకరాలు ఇస్తామని పదేళ్ల ప్రభుత్వంలో వారిని మోసం చేయడం జరిగిందని అన్నారు. 100 ఎలుకలు తిన్న పెల్లి తీర్థయాత్ర చేసినట్టు కవిత వ్యవహారం ఉన్నదని అన్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని ఇంతవరకు ఇయ్యలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి కలను నిజం చేసిందని, కేవలం నిజామాబాద్ రూరల్ 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు చేయని పనిని కేవలం రెండు సంవత్సరాల లో ప్రజలకు సంక్షేమ పథకాలు ఉచిత రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు సంక్షేమ కోసం రైతు భరోసా, రుణమాఫీ, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అందజేశామని అన్నారు. బిజెపి పాలిస్తున్న 15 రాష్ట్రాలలో ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎల్ఐసి లో పేద ప్రజలు దాచుకున్న డబ్బును ఆదాని అంబానీలకు నరేంద్ర మోడీ బదిలీ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. పేద ప్రజల డబ్బులను బ్యాంకులను మోసం చేసేవారికి అంటగట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇలానే దేశాన్ని బిజెపి పాలిస్తే త్వరలో దేశాన్ని మొత్తాన్ని అమ్మేస్తారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. బిజెపి వారికి ఎలక్షన్లు రాగానే రాముడు గుర్తొస్తాడని, రాముడు పేరుపైన ఓట్లు అడుక్కోవడం వాళ్లకి అలవాటైపోయిందని అన్నారు. దీన్నిప్రజలు గమనించి బిజెపి నాయకులను ఊర్లో తెలియకుండా చేయాలని అన్నారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఎంతో ఆకర్షితులైతున్నారని ప్రజల కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, గ్రామ సర్పంచ్ లుగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షలతో వరి ధాన్యం నానిపోతున్న క్రమంలో రైతులకు ఇబ్బంది కావడంతో వరి ధాన్యాన్ని కాపాడాలని రైతులకు తటుపాత్రులను ఇవ్వాలని నిర్ణయించమని అన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తాటి పత్రులను మోపాల్ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలోని రైతులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మోపాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, మోపాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాయి రెడ్డి , ఏఎంసీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు అంకురార్పణ

సూర్య, భీమ్‌గల్



ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీమన్ని ంబాచల క్షేత్రం పై శ్రీ లక్ష్మీనర సింహుని ఉత్సవాలకు అర్చకులు అంకురార్పణ గావించారు. స్వామి క్షేత్రంపై బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 నుండి ప్రారంభం అయ్యాయి. అందులో భాగంగా మంగళవారం అంకురా ర్పణ కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభానికి సంకేతంగా విశ్వక్షేన పూజను స్వామి వారి గర్భాలయం లో నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో కల్యాణ మండపంలో ఉంచారు.పుణ్యహ వచనము, రక్షా బంధనము, శ్రీమద్భావగీత పారాయ ణము జరిపారు. అనంతరం పుట్ట మన్ను సేకరించి, ద్వాదశ పాత్రలలో బీజాలను అలికి బీజాలు మొలకెత్తించే ప్రక్రియను జరిపారు. విగ్రహ ప్రతిష్ట చేసేందుకు ఎలాంటి ఆటంకం కలగకుండా భగవంతునికి స్వపనోత్సవం చేసే ప్రక్రియలో భాగంగా అంకురార్పణ నిర్వహించడం జరిగిందని అర్చ కులు తెలిపారు. ఉత్సవాల మొదలు నుండి చివరి వరకు ఎలాంటి విగ్నం కలగకుండ విజయ వంతంగా జరిగేందుకు అంకురార్పణ గావించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు నంబి పార్థసారథి, విజయసారథి ఇతర అర్చకులు తెలిపారు.

## వరి ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలి.

- సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి.

సూర్య, నాగిరెడ్డిపేట్

మోంథా తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు కప్పి తగిన జాగ్రత్తలు పాటించాలని తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి కోరారు. మంగళవారం తాండూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోంథా తుఫాను ప్రభావం కామారెడ్డి మెదక్ జిల్లాలపై ఉండి, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు కోతకు వచ్చిన తమ వరి పంటలను వర్షాలు తగ్గేవరకు కోతలు కోయకుండా ఉండాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా కుప్పలుగా పోసి టార్పాలిన్లు కప్పి ఉంచి జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో చంద్ర మురళి, నాయకులు రామచంద్రా రెడ్డి, సంజీవులు, భీమ్ రెడ్డి, కిష్టయ్య, అంజయ్య, రైతులు పాల్గొన్నారు.



## రౌడీ షీటర్ తో పాటు మందు బాబులకు జైలు శిక్ష

సూర్య- నవీపేట్

పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన రౌడీషీటర్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికీ జైలు శిక్ష వేధించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రౌడీ షీటర్ బనావత్ కృష్ణ (39) మద్యం సేవించి న్యూసెన్స్ చేయగా పెట్టి కేసు నమోదు చేసి జిల్లా కోర్టులో హాజరుపరచగా వారం రోజులు జైలు శిక్ష విధించారని. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన దర్యాపూర్ కు చెందిన గుగ్లోత్ మోహన్, అమృత్ రాథోడ్ లను జైల్లో హాజరుపరచగా స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం రెండు రోజుల జైలు శిక్ష వేధించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఎవరైనా వ్యక్తులు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.



## రోడ్డు మరమ్మత్తులకు ముందుకు వచ్చిన నాయకులు

సూర్య,బీర్కూర్

గత రెండు నెలల నుండి కురుస్తున్న అకాల వర్షాలతో మల్లాపూర్, బైరా పూర్ రోడ్డు మార్గం వర్షాలకు ధ్వంసం కావడంతో బైరాపూర్ మల్లాపూర్ గ్రామానికి చెందిన స్థానిక నాయకులు మొగులు గౌండ, గోపీనాథ్ నాయకులు స్పందించి రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తమ సొంత నిధులతో రహదారి పై మొరం చదును చేశారు. దీంతో గ్రామస్తులు వారిని అభినందించారు. వారి వెంట గ్రామస్తులు పండరి పటేల్, నారాయణ, సంజీవ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆకాశ దీపోత్సవం

సూర్య రాజంపేట



మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామ అటవీ ప్రాంతంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం కార్తీక దీపోత్సవాల సందర్భంగా ఆకాశ దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకొని ఆశీర్వాదం పొందారు.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, తహసీల్దార్ సతీష్, స్థానిక అధికారులు ఉన్నారు.


## కవిత - సీఎం రేవంత్ ప్రభుత్వం బిజినెస్ పార్ట్నర్లు

(మొదటి పేజి తరువాయి)

చెంచాగిరి చేస్తున్నారని విమర్శించారు. నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో ఆరు మున్సిపాలిటీలకు రూ.169.3 కోట్లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఆ నిధులు నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవేనని గుర్తు చేశారు. 80% రాష్ట్రం కేవలం 20% నిధులు మాత్రమే ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తామే నిధులు తెచ్చామంటూ ప్రచారం చేయడం విడ్డూరం గా ఉందన్నారు. ఆర్వోబీ నిధుల కేటాయింపుపై దీక్షకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు త్వరగా ఉన్నాయి మాధవ నగర్ ఆర్ఓబి వద్ద దీక్ష చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో బీజేపీ పట్టు బలంగా ఉందని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కూడా బీజేపీకి మద్దతుగా కార్యకర్తలు కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ రైటర్స్ కు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

సూర్య ఇందూర్



నిజామాబాద్ పోలీస్ కార్యాల యంలో కొత్తగా పోలీస్ స్టేషన్స్ రైటర్స్‌గా నియమితులైనటువంటి సిబ్బందికి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమగ్రంగా రికార్డుల నిర్వహణలో నైపుణ్యం పెంపొందిం చడం, పారదర్శకత , సమయపాలన పోలీసు వ్యవస్థ బలోపేతానికి ముఖ్యమైన అంశాలు అని తెలియజేశారు. ఈ శిక్షణలో పోలీస్ స్టేషన్ రైటర్స్‌కు కేసు దర్యాప్తు పత్రాలు , ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ , సైబర్ క్రైమ్ రికార్డింగ్ , రిపోర్టింగ్ , మరియు ఆధునిక పోలీస్ డాక్యుమెంటేషన్ పద్ధతులపై , మార్గదర్శకాలు అందించబడతాయి. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న స్టేషన్ రైటర్స్ కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ పూర్తి అయిన పిదప సిబ్బంది పోలీస్ స్టేషన్కు వెళ్లిన తదుపరి తమ పై అధికారులకు ఈ శిక్షణ గురించి క్షుణ్ణంగా తెలియజేసి సిబ్బంది పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదరులతో ఏవిధంగా ఉండాలో, కేసులు నమోదు అవుతే ఏ విధంగా సత్వర చర్యలు తీసుకోవాలో అట్టి కేసులలో శాస్త్ర సాంకేతిక పద్ధతులు ఏ విధంగా చేయాలో తెలియజేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ( అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి , పోలీసు శిక్షణ కేంద్రం ఏసిపి రాజశేఖర్ , సీఐ శివరాం తదితరులు పాల్గొనడం జరిగింది.

## పగలే వెన్నెల అధికారుల నిర్లక్ష్యత

సూర్య వేల్పూర్



వేల్పూర్ మండల కేంద్రం లోని బీసీ కాలనీలో పగలే వెన్నెలగా వీధి దీపాలు వెలుగుతున్నాయి. గ్రామా ల్లోని వీధి దీపాలు లేకుండా చీకట్లో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో పగలే వెన్నెల చందంగా వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. అవసరమైన చోట లేని వీధి దీపాలు ఉన్నచోట మాత్రం నిర్లక్ష్యం నీ కి గురవుతున్నాయి. ఒకపక్క కరెంటు బిల్లు ల తో గ్రామపంచాయతీలు బిల్లు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో అధికారుల అలా సత్వానికి ఈ తార్కానమని చెప్పవచ్చు. చాలీచాలని జీతాలతో గ్రామపంచాయతీ సిబ్బంది నెట్టుకొస్తున్న తరుణంలో అసలే స్థానిక ఎన్నికలు లేకపోవడంతో వాటిని పర్యవేక్షించడానికి పంచాయతీ కార్యదర్శులకు తీరిక లేనట్టుగా కనబడుతుంది. ఇకనైనా పంచాయతీ సిబ్బంది మేల్కొని పగలే వెన్నెలను చీకటి చేయాలని పలువురు కోరుతున్నారు.

# ప్రగతి భవన్ ముట్టడిస్తాం

**- రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి - బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్ మెంటు వెంటనే చెల్లించాలని లేకపోతే ప్రగతి భవన్ ను ముట్టడిస్తామని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు అన్నారు. మంగళవారంజిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదలలో జాప్యం వల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత 4 సంవత్సరాలుగా నిర్ణీత సమయానికి స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకపోవడం వల్ల కాలేజీ యాజమాన్యాలు బంద్ పాటిస్తామని చెప్పడంతో విద్యార్థులంతా తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం కాలేజీ



యాజమాన్యాలతో చర్చలు జరిపి దశల వారీగా 1200 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని మాట ఇచ్చి కూడా తప్పడంతో యాజమాన్యాలు సమ్మెకు దిగడంతో బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టలేక,పై చదువులు ఎలా సాగుతాయోనాన్న భయాందోళనకు గురవుతున్నారన్నారు. డిగ్రీ,ఇంజనీరింగ్,ఫార్మసీ,బీఈడీ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు పై చదువులు, ఉద్యోగాల నిమిత్తం సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళ్తే ఫీజు బకాయిలు రానందున విద్యార్థులే ఫీజు చెల్లించి తమ సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని షరతులు విధించడంతో దిక్కుతోచని స్థితిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని లేని పక్షంలో లక్షలాది మంది విద్యార్థులతో ప్రగతి భవన్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్, మహేష్,నరేష్,రాము, జీవన్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి బోనస్ పొందండి

**- ప్రభుత్వ మద్దతు ధరతో రైతులకు భరోసా -సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు**

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి సొసైటీ ఆధ్వర్యంలో ప్రస్తుత సీజన్‌కు మొత్తం 18 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో 10 కొనుగోలు కేంద్రాలు ఐకెపి (ఐకేపీ) పరిధిలో, అలాగే 8 కేంద్రాలు సొసైటీ పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు,ఐకెపి పరిధిలో నిర్వహిస్తున్న కేంద్రాలు లింగారెడ్డిపేట్, సోమర్యాగడితండా, తిమ్మాపూర్, శివాపూర్, కళ్యాణి, సోమరిపేట్, సాతెల్లి, పెద్దారెడ్డి, శబ్దల్పూర్, కొక్కొండ వీటిని ఐకెపి పరిధిలో నిర్వహిస్తున్నారన్నారు. అలాగే సొసైటీ పరిధిలో నిర్వహిస్తున్న కేంద్రాలు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ, మీసన్ పల్లి, బిక్కనూర్, మాసన్ పల్లి, లక్ష్మాపూర్, మీసన్ పల్లి-2, అడవిలింగాల, శివనగర్, ఎనిమిది కేంద్రాలను సొసైటీ పరిధిలో నిర్వహిస్తున్నామన్నారు. అదనంగా కొన్ని సబ్ సెంటర్లు కూడా నిర్వహించి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు సులభంగా ధాన్యం విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ రకానికి రూ. 2,389, బి గ్రేడ్ రకానికి రూ. 2,369 అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా సన్నాలకు రూ. 500 బోనస్ కూడా ప్రభుత్వం ఇస్తోందని రైతులకు ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యం కల్పించినట్లు, అలాగే సరసమైన ధరలకు .టార్పాలిన్ షీట్లు అందజేస్తామని తెలియజేశారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే



అమ్మాలని, (దళారుల)ను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ చర్యల ద్వారా రైతులకు, పారదర్శక కొనుగోలు విధానం, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు పేర్కొన్నారు.

## సంచార జాతుల సభను విజయవంతం చేయండి

**- జిల్లా అధ్యక్షులు జాదవ్ శరత్.**

**సూర్య- నవీపేట్**



రెంజల్ మండలం కందకుర్తిలో ఈనెల 30వ తేదీన ఏఐడిఎన్ టీ జాతీయ బోర్డు మాజీ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత భీకు రాంజీ ఇదాతే రానున్న సందర్భంగా నిర్వహించే సంచార జాతుల సభకు జిల్లా నుండి సంచార జాతుల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏఐడిఎన్ టీ జిల్లా అధ్యక్షులు జాదవ్ శరత్ మంగళవారం పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సామాజిక సమరసత వేదిక, ఏఐడీఎన్ టి సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో జాతీయ సంచార జాతుల అభివృద్ధి మండలి మాజీ చైర్మన్ భీకు రాంజీ ఇదాతే గత 30 సంవత్సరా లుగా సంచార జాతుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సి న కృషి, సంక్షేమ పథకాలపై కులంకషంగా సభలో చర్చ చేయడం జరుగుతుందని కాబట్టి సంచార జాతి కులాల ప్రతినిధులు గురువారం ఉదయం 8 గంటలకు హాజరు కావాలని కోరారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య బాల్కొండ**



సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ వాసుదేవ్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సురేందర్ బాబు ఆధ్వర్యంలో బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామంలోని స్టేట్ బ్యాంక్ అఫ్ హైదరాబాద్ వన్నెల్ బి బ్రాంచ్ లో బాల్కొండ సైబర్ కానిస్టేబుల్ ప్రశాంత్, రమేష్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మాయలో పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ మోసగాళ్ల వల్ల ఎవరైనా మోసపోతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి సంప్రదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ మహిళ మోర్చా కార్యవర్గ ఎన్నిక

**సూర్య రాజంపేట**



కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో నేడు కామారెడ్డి పట్టణ బీజేపీ మహిళ మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ మహిళ మోర్చా పట్టణ అధ్యక్షురాలు కంది.బాలమణి ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా.లక్ష్మీ,కౌసల్య .వరలక్ష్మి ,.రేణుక, కె.అనసూయ.ప్రధాన కార్యదర్శులుగా అక్షయ .రజిత కార్యదర్శిలుగా: జి.రత్నం ,కె.ప్రమీల ,బి.లావణ్య ,హేమలత క్యాషియర్ గా: జి.జ్యోతికార్యవర్గ సభ్యులుగా: సరిత, రత్నం, సురేఖ, .రాణి, అరుణ, లింబవ్వ, బి.సిద్దవ్వ, నందిని, అనిత, సుశీల, వనిత.పట్టణ బీజేపీ మహిళ మోర్చా నూతన కార్యవర్గాన్ని పట్టణ బీజేపీ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ శాలువాలతో సన్మానం చేయటం జరిగింది. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ పటిష్టతకు అందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు....

## పశువులకు గాలి కుంటూ నివారణ టీకాలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలో ఉచిత గాలికుంటూ నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా 298 పశువులకు (ఆవులు మరియు గేదెలు) ఉచిత గాలికుంటు టీకాలు చేయటం జరిగింది . ఈ కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గంగాధరయ్య ఆకస్మిక తనిఖీ చేశారు పాడి రైతులకు గాలి కుంటు వ్యాధి పట్ల తగు సూచనలు ఇస్తూ అవగాహన కల్పించటం జరిగింది. కార్యక్రమంలో గ్రామస్తులు బొడ్డు మనిత్, బి నర్సయ్య, బషీర్ గంగాధర్, చమన్ చిన్నయ్య, ఎమ్బారి చిన్న నర్సయ్య, పశుసంవర్ధక శాఖ సిబ్బంది డాక్టర్ గౌతమ్ రాజు, ప్రవీణ్ ఎల్ ఎస్ ఏ, ప్రణీత్ గోపాలమిత్ర, మల్లేశ్, షకీల్ పాల్గొన్నారు .నేడు నాగపూర్ గ్రామంలోని మిగిలిన పశువులకు ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరుగును. పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని తెలిపారు.

## మిషన్ భగీరథ నీళ్ల సంపు నిర్మాణానికి భూమిపూజ

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం కాలనీ లో నీళ్ల సరఫరా కొరకు మిషన్ భగీరథ పథకం ద్వారా సంపు నిర్మాణానికి జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్ రావ్ భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ నిధులతో ముప్పై మూడు లక్షల వ్యయం తో నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ ఈ రచప్ప, తహసీల్దార్ అనిల్ కుమార్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి నాయకులు చిప్ప మోహన్, నాగిరెడ్డి, అహ్మద్ మల్లప్ప పటేల్ శ్యామప్ప తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**సూర్య- నవీపేట్**




మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల దర్యాపూర్ శివారు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సోషల్ వర్కర్ ఓడ్డే రవి మంగళవారం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో గల నవీపేట్, నిజామాబాద్ ప్రధాన రహదారి పొడవున ప్రభుత్వ భూమి 42 సర్వేనెంబర్ లో గత 15 రోజులుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకొని నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరినారు. వినతి పత్రం అందజేసిన పంచాయతీ కార్యదర్శి స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## సోయా, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య పెద్ద కొడప్గల్**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో మంగళవారం మొక్కజొన్న, సోయా కొనుగోలు కేంద్రాలను జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. మొక్కజొన్న ఎకరానికి 18.50 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని, క్వింటాలుకు 2400 రూపాయలు, సోయా దాన్యం క్వింటాలుకు 5328 రూపాయల మద్దతు ధర ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎం మహేష్ కుమార్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కర్లీ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ ర్యాలా సంగారెడ్డి, సి ఇ ఓ సందీప్, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రతీ ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి

**- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

**సూర్య పెద్ద కొడప్గల్**

మంగళవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో పోషణ మాసం మహోత్సవ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం జరిపించి సంప్రదాయ పద్ధతిలో చీరలు,గాజులు, పూలు, పండ్లు అందజేశారు. ఆ తర్వాత నూతనంగా జన్మించిన పిల్లలకు అన్న ప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, బలమైన సమాజ నిర్మాణం పౌష్టికాహారంతోనే సాధ్యమవుతుందని అభిప్రాయ పడ్డారు, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లి గర్భం నుంచే పునాది జరగాల న్నారు. తల్లి మంచి పౌష్టికాహారం తీసుకోగలిగితే పుట్టబోయే పిల్లలు కూడా బలంగా, దృఢంగా, ఆరోగ్యవం



తంగా జన్మిస్తార న్నారు. పిల్లలు,గర్భిణులు, బాలింతలు మరియు కిశోర బాలికల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం,ఆరోగ్య అవగాహన పెంపొందించడం చాలా అవసరమని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం అంగన్వాడీలు చేస్తున్న కృషిని అభినందించారు. మారుతున్న మన ఆహారపు అలవాట్ల కారణంగా మన ఆరోగ్యం చెడిపోతుందని, వివిధ రోగాలకు గురవుతున్నామని అన్నారు. మళ్ళీ మన పాత ఆహారపు పదార్థాలు జొన్నలు, సజ్జలు,రాగులు, మిల్లెట్స్ ( చిరుధాన్యాలు ) వినియోగించాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని,గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యం మరియు వారికి అందిస్తున్న పౌష్టిక ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని చెప్పారు. జుక్కల్ నియోజకవర్గంలో 39,120 కుటుంబాలు అంగన్వాడీ వ్యవస్థ ద్వారా లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు 40 టాయిలెట్స్ మంజూరు అయ్యాయని త్వరలోనే వాటి నిర్మాణాలు పూర్తి చేస్తామని, అలాగే నూతన అంగన్వాడీ భవనాల నిర్మాణాలను కూడా చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి పి డి ఓ కళావతి వివిధ మండలాల సూపర్వైజర్లు, అధికారులు, నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి ఎంపీడీవోగా నూతన బాధ్యతలు చేపట్టిన తహెరా బేగం

**- పుష్పగుచ్ఛం అందించిన ఇంచార్జ్ ఎం పి డి ఓ అతినారపు ప్రకాష్..!**

**సూర్య ఎల్లారెడ్డి**



మండల కేంద్రమైన ఎల్లారెడ్డి లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో ఎంపీడీవోగా తహరా వేగం ఎంపికయ్యారు. ఇంచార్జ్ ఎంపీడీవోగా అతినారపు ప్రకాష్ విధులు నిర్వర్తించారు. ఈ తరుణంలో ఆయన స్థానంలో ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడంతో తాహెరా బేగం కు ఇంచార్జ్ ఎంపీడీవో అతినారపు ప్రకాష్ శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు అనంతరం, పరిషత్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు శాలువతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో తహేరా బేగం మాట్లాడుతూ. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ ST మోర్చా కార్యవర్గ ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో నేడు కామారెడ్డి పట్టణ బీజేపీ ST మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ ST మోర్చా పట్టణ అధ్యక్షుడు వినోద్ ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కె.రాములు, కె.ప్రవీణ్, కె.ప్రశాంత్,రాథోడ్ అనిల్, బి.నవీన్.ప్రధాన కార్యదర్శులుగా: కె.నవీన్. కార్యదర్శిలుగా.బి.రవి, బి. సంజు, కె.ఆనంద్, కె. రవీందర్. క్యాషియర్ గా: కె.గంగాధర్ లను నియమిస్తున్నట్టు తెలియజేశారు. పట్టణ బీజేపీ ST మోర్చా నూతన కార్యవర్గాన్ని పట్టణ బీజేపీ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ శాలువాలతో సన్మానం చేయటం జరిగింది. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ పటిష్టతకు అందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు.

## వైభవంగా అఖండ హరినామ సంకీర్తన

**సూర్య- నవీపేట్**



యంచ గ్రామంలో గుట్టపై గల అతి పురాతన శ్రీ విఠలేశ్వర ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా శ్రీ అఖండ హరినామ సప్తాహ్, శ్రీ జ్ఞానేశ్వరీ పారాయణం బుధవారం ప్రారంభించనున్నామని మంగళవారం గ్రామస్తులు తెలిపారు. ఆలయంలో వారం రోజులపాటు జానపద కళాకారు లు అఖండ హరినామ సంకీర్తన వైభవంగా నిర్వహిస్తారని అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ. గత 9 సంవత్సరాల నుండి యంచ గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీ విఠలేశ్వర ఆలయంలో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమాలను జరుపుతున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం బుధవారం నుండి వారం రోజుల పాటు కాకడ హారతి, జ్ఞానేశ్వరీ పారాయణము, గాదా భజన్, ప్రవచనాలు, హరిపాఠ్, జాగరణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని విఠలేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని భక్తులకు సూచించారు.

## అకాల వర్షం..... రైతులకు భారీ నష్టం

**- తక్షణమే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గర్గుల్ తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో చాలా మంది రైతులకు అకాల వర్షం కారణంగా తీవ్ర నష్టం వాటిల్లింది , ఆకాల వర్షం మూలంగా తడిసిన వడ్లను ఆరబెట్టిన వెంటనే రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తక్షణమే ఆ యొక్క ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రజా సంఘాలు, రైతులు కోరడం జరిగింది.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేసిన అడిషనల్ కలెక్టర్ విక్టర్

**- ఆయన వెంట తహసిల్దార్ ప్రేమ్ కుమార్ డిటి శ్రీనివాస్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలో నీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జెసి జాయింట్ కలెక్టర్ విక్టర్ మంగళ వారం పరిశీలించారు , అనంతరం జాయింట్ కలెక్టర్ విక్టర్ ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ తో పాటు డిటి శ్రీనివాస్ త కలిసి గండి మాసానిపేట్ కేంద్రాన్ని సందర్శించినారు, జాయింట్ కలెక్టర్ విక్టర్ వరి ధాన్యాన్ని తేమ శాతాన్ని పరిశీలించినారు అనంతరం ఆయన మాట్లాడుతూ 17 శాతం పెంచకుండా తొందరగా రైస్ మిల్ కు తరలించాలని కార్యదర్శి విశ్వనాథం కు పలు సూచనలు చేశారు, కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యానికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు, కొనుగోలు



కేంద్రాల వద్ద అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని కార్యదర్శి విశ్వనాథంకు సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, క్లస్టర్ ఆఫీసర్ ముఖిత్, రవీందర్, రాజా గౌడ్ పిపిసి ఇన్చార్జిలు కార్యదర్శి విశ్వనాథం రైతులు పాల్గొన్నారు.

## సేపక్ తక్రా కామారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఎన్నిక

**సూర్య రాజంపేట**



తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యువకుడు కుమ్మరి నరేష్‌ను సేపక్ తక్రా కామారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘం కోశాధికారి సతీష్, ఉపాధ్యక్షులు అశోక్, రసూల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శులు ప్రేమ్‌రాజ్, శ్రీనివాస్ రెడ్డి, వికేష్ ఈ సందర్భంగా నరేష్‌కు అభినందనలు తెలియజేశారు. మాట్లాడుతూ, క్రీడా రంగ అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని తీసుకురావడంలో నరేష్ వంటి యువ నాయకులు కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాలో సేపక్ తక్రా క్రీడను గ్రామీణ స్థాయి వరకు విస్తరించేందుకు అన్ని వర్గాల సహకారం అవసర మని పేర్కొన్నారు. క్రీడాకారులకు శిక్షణా శిబిరాలు, పోటీలు నిర్వహించి ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తించి ప్రోత్సహించే దిశగా కృషి చేయను న్నట్లు తెలిపారు. కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కుమ్మరి నరేష్ మాట్లాడుతూ, క్రీడాకారుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, రాష్ట్రస్థాయి పోటీల్లో కామారెడ్డి జిల్లా పేరు నిలబెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు

**సూర్య కామారెడ్డి టౌన్**




ఈరోజు నుండి రానున్న మూడు రోజుల్లో భార్య నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ఐఎండి వాతావరణ శాఖ తెలిపింది , జిల్లా ప్రజ లందరూ ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## జిన్నింగ్ మిల్లు, అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మంగళవారం మద్నూర్ మండలం కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్ మద్నూర్ మండలంలో అంతరాష్ట్ర సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను మంగళవారం నాడు తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో వరి కోనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. సన్న వడ్లకు 500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రం లోకి సన్న వడ్లు రాకుండా రాష్ట్ర సరిహద్దు వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా పత్తి పంటను మార్కెట్ కు వస్తున్నందున దానికి సంబంధించిన జిన్నింగ్ మిల్లు ను పరిశీలించారు. మిల్లులో తీసుకుంటున్న జాగ్రత్తలు ఏర్పాట్లను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ కార్యదర్శిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ గారి వెంట తహసీల్దార్ ఎం డి ముజీబ్, సివిల్ సప్లై నాయబ్ తహసిల్దార్ ఖలీద్, రెవెన్యూ, పోలీస్, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పచ్చదనానికి పది మెట్లు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు ఎంతో చరిత్ర పేరు ప్రఖ్యాతలు గలవు ఈ కళాశాలలో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో పలు సంస్థలు పలు విభాగాలు పలు రాష్ట్రాల్లో ఎంతో పేరు ప్రఖ్యాతలుగా ఉన్నటువంటి అధికారులుగా ప్రస్తుతం పని చేస్తున్నారు కొందరు విశ్రాంతి ఉద్యోగులుగా ఉన్నారు. అలాంటి మహానుభావులను అందించినటువంటి కామారెడ్డి ప్రభు త్వ డిగ్రీ కళాశాల ఈరోజు తీర్చిదిద్దబడుతుంది దానికి కారణం ఎంఎస్సీ ఎన్సిసి కాలేజీలోని సిబ్బంది విద్యార్థులు చాలా శ్రద్ధతో సేవాభావంతో చేర్చిదిద్దడంలో వారి యొక్క కృషి స్లాగనీయం.

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలం ఎంపీడీవో గా శ్రీనిధి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల వెలువడినటువంటి గ్రూప్ వన్ ఫలితాలలో ఎంపిక కావడంతో బీర్కూరు మండలం ఎంపీడీవో గా బాధ్యతలను స్వీకరి ంచారు. ఆమె మాట్లాడుతూ మొదటిసారిగా బీర్కూరు మండలంలోని తన సేవలను అందిస్తున్నానని మారుమూల గ్రామం నుండి ఈ స్థాయికి రావడ ం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ పారదర్శకత, సమర్థత సేవా భావం కలిగి పరిపాలన అంది ంచేందుకు కృషి చేస్తానని, మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పతంలో తీసుకు వెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం కార్యాలయంలో వివిధ శాఖల అధికా రులతో సమావేశమై అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పనులు, హరి తహారం, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాల పురోగతిని సమీక్షించారు. అనం తరం కార్యాలయ సిబ్బంది మెహబూబ్, భాను ప్రకాష్,అక్మల్ పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# చట్టాలు ప్రజలకు నేస్తాలు

**- సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజల ప్రగతి, సంక్షేమం, అభివృద్ధి కోసం శాసన వ్యవస్థలు చేసే చట్టాలు, ప్రజలకు నేస్తాలుగా నిలబడతాయని నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు తెలిపారు.గ్రామాలలో భూ సంబంధిత వివాదాలు న్యాయసేవ సంస్థ ద్వారా కాని న్యాయవాదుల ద్వారా కాని రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవడం వలన చటబద్ధమైన విలువ ఉంటుందని, చట్టపు రూపు తీసుకురాగలరని ఆయన అన్నారు. నిజామాబాద్ నగరంలోని "వర్డ్"స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన వుమెన్ ఆర్గనైజేషన్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ వర్డ్ క్షేత్రస్థాయి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు.క్షేత్రస్థాయిలో పని చేస్తున్న వారికి ప్రజా సమూహాల సమస్యల చిట్టా తెలుస్తుందని అవి అన్ని న్యాయ పరిధిలో పరిష్కరించే అవకాశలే ఎక్కువ అని అన్నారు. గట్టు పంచాయతి, కుటుంబ వివాదాలు, భార్యభర్తల మధ్య తగాదాలు ఏవైనా చట్టాలా ద్వారా దీర్ఘకాలిక ముగింపును కోరుకోవడానికి ప్రేరేపించాలని సూచించారు. గృహహింసకు సంబంధించిన సమస్యలు చాలా వరకు ఇరుపక్షాలు రాజీపడడానికి అవకాశం ఉన్నవేనన్నారు. న్యాయ వివాదాలను చట్ట పరిపమితులలో పరిష్కరించుకోవడానికి న్యాయార్థులను చైతన్యవంతులను చేయాలని జడ్జి ఉదయ్ భాస్కర్ రావు తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ భీమా కంపెనీలలో వ్యక్తిగత భీమా, గ్రూప్ భీమా చేయడం వలన పౌరులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. పోస్టల్ బీమా, కార్మిక బీమా పథకాలు వ్యక్తులను ఆర్థికంగా ఆదుకునే వనరులని ఆయన అన్నారు. సదస్సుకు సందానకర్తగా న్యాయవాది ఆశ నారాయణ వ్యవహారించారు. సదస్సులో వర్డ్ సిబ్బంది రాణి, కిరణ్మయి,విజయ్,ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులు వారోత్సవాల్లో భాగంగా

**- కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం**

**సూర్య బీబీపేట**




మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలోదేశ రక్షణ కోసం ప్రజల ధనమాన ప్రాణాలను రక్షణగా కాపాడుటకు తీవ్రవాదుల దాడిలో అసువులు బాసి వీర మరణం పొందిన అమర వీరుల జవానుల ఆత్మ శాంతి కోసం మంగళవారం నాడు గౌరవనీయులు కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర IPS ఆదేశానుసారం కార్యక్రమంలో భాగంగా యావత్తు భారతదేశం అంతా అక్టోబర్ 2024 నుండి 2025 అక్టోబర్ వరకు ఈ సంత్సరంలో 191మంది పోలీస్ ఆఫీసర్స్ శత్రువుల దాడిలో వీరమరణం పొందినారు. మన కామారెడ్డి జిల్లాలో 1989 నుండి 2001వరకు 7మంది తీవ్రవాదుల దాడిలో అమరత్వం పొందినారు. వారిని స్మరించుకుంటూ స్మృతి గీతాలు పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి,శేషరావు.అమర వీరుల యాదిలో పాటల మాటల ద్వారా అవగాహనా కల్పించనైనది.సైబర్ నేరాలపై ప్రవీణ్ అవగాహనా కల్పించారు. టోల్ ఫ్రీ 1930 నెంబర్ కి కాల్ చేయాలనీ అన్నారు.షి టీమ్స్ సభ్యులు PC.భాను అవగాహనా కల్పించారు. అత్యవసర సమయంలో 100 నెంబర్ కి కాల్ చేయాలనీ అవగాహన కల్పించారు మైనర్లపై జరుగు నేరాల పట్ల పోలీస్ అమర వీరుల త్యాగాలు. ఈ కార్యక్రమంలో బీబీపేట సబ్-ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ప్రిన్సిపాల్ గోపీచంద్, ఉపధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**




టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశం మంగళవారం హైదరాబాదులో జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉద్యోగుల పక్షాన జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా ఉద్యోగుల సమస్యలపై తీర్మానం చేసిన విధంగా మొదటగా ఉద్యోగులకు ఈహెచ్ఎస్ పథకాన్ని రూపకల్పన చేసి అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. పెన్షనర్స్ బెనిఫిట్స్ రాక చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తుకు చేస్తూ,అవి వెంటనే వచ్చే విధంగా చూడాలని, అదేవిధంగా అనేక పెండింగ్ సమస్యలు ఉన్నప్పటికీ ఉద్యోగులకు సంబంధించి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ పై సంఘం దృష్టి సారించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. పీఆర్సీ గడువు ముగిసి సంవత్సరాలు గడుస్తున్నాయని వాటిని వెంటనే సాధించుకోవడం అవసరం అని తెలియజేస్తూ మున్సిపాలిటీలలో మున్సిపాలిటీ హెచ్ఆర్ఏను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉద్యోగుల మెడికల్ బిల్లులు మంజూరు, వివిధ శాఖలలో క్యాడర్ స్ట్రెంత్ పెంచటానికి సంబంధించి సంఘం చేసిన కృషి పట్ల ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, కేంద్ర సంఘం భాధ్యులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని సదా శివనగర్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంనకు భూమి పూజ, రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారుడి ఇంటి నిర్మాణం చేపడుతున్న తీరును పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడు అరటి మంగలక్ష్మీ లింబాద్రి నిర్మించుకుంటున్న ఇళ్లు దాదాపుగా ముగింపు దశలో ఉందని 20 రోజుల్లో పూర్తి చేసుకొని గృహప్రవేశానికి రెడీ అవుతుందన్నారు. లబ్ధిదారుల తో ప్రత్యక్షంగా మాట్లాడి ఇంటి నిర్మాణ పురోగతిని ఆరా తీసి, నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.అంతకుముందు సదా శివనగర్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నకు మార్కవుట్ చేసిన లబ్ధిదారుని ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి, ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలనుఅన్నారు.అలాగే మార్కావుట్ కానీ వాటిని వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులకు సొంతింటి కలను నెరవేర్చుడం లో, పేద ప్రజలకు శాశ్వత నివాసం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్దిదారుల మోములో వెలుగులను నింపుతుందని లబ్ధిదారు అరటి మంగలక్ష్మీ లింభాద్రి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ కానిస్టేబుల్ అభినందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కానిస్టేబుల్గా విధులు నిర్వర్తిస్తూ TSPSC నిర్వహించిన పరీక్షలో ఎక్స్టెన్షన్ అధికారిగా ఎంపికైన నిజాంసాగర్ కానిస్టేబుల్ ను నేనవత్ కస్తూరి ని అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నిజాంసాగర్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న నేనవత్ కస్తూరి (స్థలం: బాన్సువాడ మండలం, బోర్గం క్యాంపు గ్రామం) తన కృషి, పట్టుద లతో యువతకు ఆదర్శంగా నిలిచారు. కస్తూరి గారు ఏక్లారా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో పదో తరగతి వరకు విద్యనభ్యసించి, అనం తరం వరంగల్లో ఇంటర్మీడియట్, కోటీ ఉమెన్స్ కాలేజ్లో డిగ్రీ పూర్తి చేశారు. 2024లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్గా ఎంపికై నిజాంసా గర్ పి.ఎస్లో విధులు చేపట్టారు. విధుల్లో నిబద్ధతతో పాటు నిరంతర అభ్యా సాన్ని కొనసాగిస్తూ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహ ంతో 2025లో TSPSC నిర్వహించిన ఎక్స్టెన్షన్ అధికారి గ్రేడ్ వన్ ఉమెన్ డెవలప్మెంట్ చిల్డ్రన్స్ డిపార్ట్మెంట్ ఉద్యోగాన్ని సాధించడం విశేషం. పోలీస్ శాఖలో ఎదురయ్యే సమస్యలు, సమయాభావం మధ్య కూడా లభించిన ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని విజయం సాధించిన కస్తూరి గారిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించి మేమెంటోతో సత్కరించారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా తన ప్రతిభతో మంచి పేరు సంపాదించి, ప్రజలకు సేవ చేస్తూ, తనదైన ముద్రను వేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, IPS ఆకాంక్షించారు."

## కార్మికుల ఐక్యత ..... భావితరాల కోసం

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈరోజు వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న వాటర్ మెన్స్ ఎలక్ట్రిషన్స్ మరియు సంపుల వద్ద పనిచేసే లీకేజ్ మోటార్ టీం అందరు కలిసి సిఐటియు లో చంద్రశేఖర్ రాజనర్సు ఆధ్వర్యంలో 140 మంది చేరడం జరిగింది ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వాటర్ సప్లై కమిటీ వేయడం జరిగింది ఇట్టి కమిటీకి గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్ గారు అధ్యక్షుడిగా అయాజ్ ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనర్సు ఉపాధ్యక్షులు కాత్రియాల ప్రభు వై రాజు కే సాయి భూలక్ష్మి కోశాధికారి నాగరాజు సహాయ కార్యదర్శి ముధం కృష్ణ, నర్సింలు ఆర్గనైజేషన్ సెక్రటరీ అజయ్ అబ్బాస్ సలహాదారులు అన్నపల్లి శ్రీనివాస్ ఖలీముద్దీన్ ఇస్మాయిల్ మహేష్ ధర్మసేన రవీందర్ శంకర్ కార్యవర్గ సభ్యులు భాస్కర్ మహమూద్ ఎల్లవ్వ సుజాత సంజీవ్ నవీన్ చరణ్ సంగారెడ్డి కే లింగం బాల్ నర్సు రాములు అన్వర్ బాలయ్య సత్యం వై రాజు బాపిరాజు దేవేందర్ ఏ శంకర్ T నర్సింలు బాలరాజ్ ఎం సత్యం వై నర్సింలు కే శ్రీనివాస్ ఎస్ కే కలీం బాల్రాజ్ అంజద్ పిట్ల శీను ఇకమికి కార్మికుల హక్కుల కోసం పని చేయాలనీ వారు సూచించినరు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి లో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు కు,ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు విజ్ఞప్తి

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసీ బస్ డిపో ని ఏర్పాటు చేయాలని కోరుతూ,మంగళవారం టి జి ఎస్ ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డిని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కలిసి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో బస్ డిపో ఆవశ్యకతను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు.

నియోజకవర్గంలోని పలు గ్రామీణ ప్రాంతాలకు నేటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరిన్ని కొత్త బస్సులను కేటాయించాలని కోరారు. ఎల్లారెడ్డి ప్రజల రవాణా అవసరాల దృష్ట్యా నూతన ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరారు. డిపో ఏర్పాటు కు అనువైన 5 ఎకరాల స్థలం సైతం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కాగా ఇటీవల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి 10 నూతన బస్సులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని ఎండి నాగిరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ఐకెపి సిసి కొమ్మ దత్తుకు ఘనంగా సన్మానం

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



మండలంలోని తాండూర్ త్రిలింగేశ్వర ఆలయ చైర్మన్, ఐకెపి సిసి కొమ్మ దత్తుకు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కి అవార్డు రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని మండల ఐకెపి ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో జీనియస్ బుక్ ఆఫ్ రికార్స్ అవార్డు అందుకున్న సందర్భంగా ఐకెపి సిసి కొమ్మ దత్తు ను ఐకెపి సిబ్బంది, మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు శాలువాలు కప్పి, మెమెం టో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథంతోపాటు, కళా పోషణ, ఆధ్యాత్మిక రంగాలలో ఎంతో నైపుణ్యత చూపిస్తూ మల్టీ టాలెంట్ అవార్డు పొందడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. విభిన్న రంగాల్లో ప్రావీణ్యత కలిగిన అవార్డు గ్రహీత దత్తు తమ మధ్య ఉండడం, తమతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో వారికి మరింత గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత, సిసిలు రమేష్, నారాయణ, రషీద్, నజీర్, సావిత్రి, స్త్రీనిధి మేనేజర్ అమల, అకౌంటెంట్ రాజు, ఆపరేటర్ రవి, వివోఏలు, సిబ్బంది పాల్గొన్నారు.